# <u>పత్రికా ప్రకటన</u>

తేది.06-02-2017.

# మార్పు దిశగా పట్టుబడ్డ ఈవ్‌టీజర్లకు కౌన్సిలింగ్

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్ధేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేసి, విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. అనంతరం పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ది.06.02.2017న వాసవ్య మహిళా మండలిలో 21 మంది ఈవ్‌టీజర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. జీవితంలో జరిగే పొరపాట్లను మనిషి సరిదిద్దుకుని, మంచి పనులకు శ్రీకారం చుట్టాలని ఈవ్‌టీజర్లకు తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరికీ కుటుంబ వ్యవస్థ ఉంటుందని అందులో తల్లిదండ్రులు, అక్కచెల్లెళ్ళు అనే బంధాలు ఉంటాయని, ఈవ్‌టీజింగ్ చర్యలు కుటుంబ సభ్యులు కూడా సహించరన్నారు. ఈవ్‌టీజింగ్ చర్యల వలన చాలా మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకోవడం, చేస్తున్న ఉద్యోగాలు మానివేయడం కొన్ని సందర్భాల్లో బయటకు రావడానికి భయపడటం జరుగుతుందన్నారు. మన కుటుంబ సభ్యులు లేదా సొంత వ్యకులకు ఇటువంటి ఈవ్‌టీజింగ్ చర్యలు ఎదురైతే మనమెంత బాధపడతామో అర్ధం చేసుకుని, తోటివారి ఏడుపులు మనకు ఆనందాన్ని ఇవ్వదని గ్రహించి, భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడకుండా పరివర్తన చెందాలని ఈవ్‌టీజర్లకు హితవు పలికారు. ప్రతి మనిషిలో పలు విధాలైన స్వభావాలు ఉంటాయని, మనిషి మనసులో మహిళలపై ఉన్న కొన్ని దురభిప్రాయాలు మరియు అపోహలను తొలగించాలనే ఉద్ధేశ్యంతో ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఈవ్‌టీజర్లకు తెలియజేశారు.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు 'మహిళా మిత్ర'ను ఏర్పాటు చేసి తద్వారా మహిళా రక్షక్ బృందాలతో ఈవ్‌టీజర్లను అదుపులోకి తీసుకుని, వారిలో పరివర్తన కోసం చేస్తున్న ఈ విధానం విజయవాడతో ప్రారంభమవగా భవిష్యత్తులో రాష్ట్రంలోని 13 జిల్లాలకు విస్తరించేలా ప్రతి ఒక్కరూ తోడ్పాటునందిస్తూ, విజయవాడను నేరరహిత నగరంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించడం జరిగింది.

కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్యా, వాసవీ మహిళా మండలి సభ్యులు శ్రీమతి కీర్తి, శ్రీమతి సుహాసిని, శ్రీమతి సత్యవతి మరియు నార్త్‌జోన్ ఏసిపి శ్రీమతి శ్రావణి, ఇన్‌స్పెక్టర్ శ్రీ లక్ష్మీనారాయణ మరియు మహిళా రక్షక్ బృందాలు పాల్గొన్నారు.

--- xx ---